రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com


ప్రకాశం




జిల్లా వార్తలు

శుక్రవారం | 6-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 609 పేజీలు: 2 వెల : రూ.7


# దోమల.. దండయాత్ర



- ☀ పూడుకుపోయిన డ్రైనేజీలు
- ☀ పల్లెల్లో జ్వరాల బారిన జనం
- ☀ డెంగీ, మలేరియాల వ్యాధులు సోకుతాయనే భయం
- ☀ మూలకు చేరిన ఫాగింగ్ యంత్రాలు
- ☀ నీటి నిల్వలు, అపరిశుభ్రతపై అవగాహన కల్పించని అధికారులు



**ఉలవపాడు, మార్చి 5 (జాతీయ వార్త):** పల్లెలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దోమల బారినపడి పలువురు జ్వరాలతో బాధపడుతున్నారు. పల్లెల్లో ఫాగింగ్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. నెల రోజులకు ఒకసారైనా ఫాగింగ్ చేయవలసి ఉండగా, వాటి ఊసే లేకపోవడంతో రోజురోజుకూ దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. డ్రైయినేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడం, పూడుకుపోవడం, మరుగుదొడ్ల కొరత వంటి కారణాలతో దోమల పెరుగుదల అధికమైందని వైద్యులు చెబుతున్నారు. ఎడిస్ ఈజిప్ట్ దోమల వల్ల డెంగ్యూ, ఎనాఫిలిస్ దోమల వల్ల మలేరియా, క్యూలెక్స్ దోమల వల్ల బోదకాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల నీరు కలుషితమై టైఫాయిడ్, కలరా, కామెర్లు వంటి వ్యాధులూ పెరిగే అవకాశముందని ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు, ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు సూచనలు చేయాల్సి ఉండంగా, అ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఉలవపాడు మండలంలో 12 గ్రామ పంచాయతీలుండగా కేవలం కొన్ని గ్రామ పంచాయతీలకు మాత్రమే ఫాగింగ్ యంత్రాలను ప్రభుత్వం అందజేసింది. పదిహేను రోజులకొకసారి గ్రామాల్లో ఫాగింగ్ చేయాల్సి ఉండగా, క్షేత్ర స్థాయిలో ఫాగింగ్ చేయడం లేదు. వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, మూలకు పెట్టడంతో చెడిపోయాయి. వాటి రిపేర్ చేయడానికి రూ. వేలల్లో ఉండగా అధికారులు మొగ్గు చూపడం లేదు. దోమల నివారణకు ఫాగింగ్ చేసేందుకు రోజుకు రూ.5 వేలు కిరాయికి తీసుకవచ్చి ఫాగింగ్ చేస్తున్నారు. ఇకనైనా జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారులు స్పందించి దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాల్సివుంది.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



ప్రకాశం

# వివాహ వేడుకల్లో నేతలు

గుడ్లూరు, మార్చి 5 (జాతీయవార్త): మండలంలోని చేమిడిదేపాడు గ్రామానికి చెందిన చిత్తారు మల్లికార్జునరావు, హైమావతి (సర్పంచ్) దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైఎస్ఆర్ సీపీ నాయకులు ఉన్నారు.



## పాత్రికేయుడు మాధవరావు తనయుడి వివాహానికి మాజీ ఎమ్మెల్యేలు




కందుకూరు, మార్చి5 (జాతీయ వార్త): సీనియర్ పాత్రికేయులు ఉప్పుటూరి మాధవరావు కుమారుడు రవి కిషోర్ బాబు, స్వాతి వివాహ మహోత్సవం కందుకూరులోని జనార్ధన స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి మానుగుంట మహిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సిపిఐ జిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు, సిపిఎం ముప్పరాజు కోటయ్య, నాయకులు జి వెంకటేశ్వర్లు, దాసరి మాలకొండ రాయుడు, సిపిఐ నాయకులు ఆనందమోహన్, టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, గుర్రం మాల్యాద్రి, వడ్లమూడి సురేష్, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గోచిపోతుల మోషే, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్ ఉపాధి హామీ కోర్సు డైరెక్టర్ బాబురావు, టిడిపి నాయకులు అడపా రంగయ్య, వేణు, గుర్రం మల్లికార్జున, సర్పంచులు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, వైసిపి నాయకులు ఇంటూరి మాధవరావు, గణేష్ గంగిరెడ్డి, వెంకట్రావు, రఫీ, కోవూరు సర్పంచి ఆవల మాధవరావు సర్పం కుమ్మర బ్రహ్మయ్య తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



## వధువుని ఆశీర్వదించిన బుర్రా

లింగసముద్రం మార్చి 5 (జాతీయ వార్త): ముత్యాలపాడు వైసిపి నాయకులు బోల్లినేని నరసింహారావు కుమార్తె వివాహానికి కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం హాజరయ్యారు. సందర్భంగా వధువునీ ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, వైసిపి నాయకులు తోకల కొండయ్య, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, రాచగర్ల దర్గా బాబు, రాజారావు, తదితరులున్నారు.



## ఎస్ఐని సత్కరించిన రఫీ

లింగసముద్రం మార్చి 5 (జాతీయ వార్త): లింగసముద్రం ఎస్సై జి.రాంబాబును తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ రఫీ, కరిముల్లా బుధవారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఊరూరా దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

ఒంగోలు, మార్చి5 (జాతీయ వార్త): రాష్ట్ర మారిటోరియం బోర్డు చైర్మన్, కొండేపి నియోజకవర్గ నేత దామచర్ల సత్య జన్మదిన వేడుకలు గురువారం ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కొండేపి నియోజకవర్గంలో మర్రిపూడి, పొన్నలూరు, జరుగుమల్లి, టంగుటూరు, సింగరాయకొండ, కొండపి మండలాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దామచర్ల కుటుంబ అభిమానులు కేకులు కట్ చేసి తమ అభిమాన నాయకుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గురు వారం ఉదయం టంగుటూరు మండలం తన స్వగ్రామమైన నాయుడుపాలెంలో తల్లిదండ్రుల ఆశీర్వచనాలు తీసుకున్న సత్య అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు.





## అంగన్వాడీలకు..
# ఇచ్చిన హామీలు అమలు చేయాలి
### వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు, మార్చి 5 (జాతీయ వార్త):ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను నిలబెట్టుకోకుండా మహిళలతో పాటు అన్ని వర్గాలకు అన్యాయం చేశారని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ విమర్శించారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. అంగన్వాడీ కార్యకర్తల గౌరవ వేతనాలను పెంచుతామని చెప్పి మోసం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే చెల్లుతుందని అన్నారు. మాట ఇస్తే తప్పకూడదు అనే నినాదంతో గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు అడుగులు వేశారన్నారు. గతంలో 42 రోజులు ధర్నాలు చేసిన కూడా వాటికి కూడా గౌరవ వేతనం కల్పించి సాధ్యమైనంతవరకు చేయాల్సిన న్యాయం అంగన్వాడీ వర్కర్లకు గత ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేయూత పథకం ద్వారా సంవత్సరానికి మహిళలకు 18500 నేరుగా వారి అకౌంట్లలో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# పచ్చిరొట్టతో నేల భూసారం
### కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సైంటిస్టు డా.జి.ప్రసాద్ బాబు






గుడ్లూరు, మార్చి 5 (జాతీయవార్త): మండలంలోని చిమిడితిపాడు, పురేటిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ సైంటిస్టు డా.జి.ప్రసాద్ బాబు పాల్గొని రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పచ్చిరొట్ట పైర్లు వేసుకొని నేలలో భూసారం పెంచుకోవాలన్నారు. సిపార్సు చేసిన మోతాదులోనే రసాయనిక ఎరువులను వాడుకోవాలన్నారు. నేలద్వారా వచ్చే ఫ్యుజేరియం తెగులు నివారణకు 15 రోజులు ట్రైకోడెర్మా విరిడె వేయాలన్నారు. మాగిన పశువుల పెంటను ఆఖరి దుక్కిలో తేమ ఉన్నప్పుడు వేసుకోవాలన్నారు. మెగ్నీషియం లోప నివారణకు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేటును 7-10 రోజుల వ్యవధిలో ప్రత్తి వేసిన 45, 75 రోజుల తరువాత రెండు సార్లు, బోరాన్ లోప నివారణకు పైరు వేసిన 60, 90 రోజుల తరువాత లీటరు నీటికి 1.5 గ్రాముల బోరాక్స్ వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలన్నారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. వెంకటేష్ మాట్లాడుతూ రైతులు సమగ్ర సస్య రక్షణలో భాగంగా రసం పీల్చే పురుగుల నిఘా , నియంత్రణకు 10 పసుపు రంగు జిగురు అట్టలు, కాయ తొలిచే పురుగుల నివారణకు ఎకరాకు ప్రతి పురుగుకు 10 లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిమిడితిపాడు గ్రామ ఉద్యాన సహాయకులు వెంకట్రావు, పురేటిపల్లి ఇన్చార్జి గ్రామ వ్యవసాయ సహాయకులు జి. ప్రేమ్ బాబు, గ్రామ వెటర్నరీ సహాయకులు యశ్వంత్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెం కేజీబీవీలో మహిళా దినోత్సవం

వలేటివారిపాలెం, మార్చి 5 (జాతీయ వార్త): వలేటివారిపాలెం కస్తూర్బా బాలికల విద్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ గర్భస్థ శిశులింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కిశోర బాలికల పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

* 174 కేంద్రాల్లో పరీక్షలు
* 28వేల మంది విద్యార్థులు హాజరు
* వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
* డీఈఓ బాలాజీరావు




కందుకూరు, మార్చి 5 (జాతీయ వార్త): పదోతరగతి విద్యార్థులకు ఈ నెల 16వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ బాలాజీరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్‌కార్యాలయ సమావేశ హాలులో డివిజన్‌లోని అన్ని మండలాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ బాలాజీరావు మాట్లాడుతూ. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలను ముందస్తుగా సందర్శించి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని సూచించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ దాకా జరిగే ఈ పది పరీక్షలకు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 174 పరీక్ష కేంద్రాలలో సుమారు 28 వేల మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రభుత్వం, అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యాశాఖ అడుగులు వేస్తుందన్నారు. డిసెంబరు 6 నుంచి వంద రోజుల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాన్‌లో గతానికి భిన్నంగా షైనింగ్, రైజింగ్ స్టార్స్ గుర్తించి వారికి ఎస్సీఈఆర్టీ వారి షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వెనుకబడిన విద్యార్థులను ఉత్తీర్ణులు చేసే దిశగా బోధన ప్లాన్ రూపుదిద్దారని, ముందుగా ఏ, బీ, సీ, డీ నాలుగు కేటగిరీలుగా విద్యార్థులను విభజించి. ఏ, బీ లను వంద రోజుల ప్లాన్ లో నడిపిస్తారు. సీ,డీ విద్యార్థులపైన ప్రత్యేక ఫోకస్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజు బోధన పూర్తయ్యాక వాటిపై పరీక్ష నిర్వహిస్తారు. గత ఏడాది వారానికి ఒకసారి పరీక్ష పెట్టారు దానిలో మార్పు తెచ్చారు. రోజు పూర్తయిన పరీక్షలో విద్యార్థుల ప్రతిభ వివ రాలు ఒక యాప్‌లో నమోదు చేయించడం జరుగుతుందన్నారు. నూరుశాతం ఫలి తాలు సాధించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓలు, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన డీఈవో

పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీ రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రత్యేక ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడారు. నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రిజిస్టర్లు పరిశీలించారు. డీఈవో వెంట ఎంఈఓ కె. సుబ్బారెడ్డి ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546